క్లుప్తంగా

ఇఫ్తార్ విందులో ప్రభుత్వ విప్ పీఆర్కే



కారెంపూడి: కారెంపూడిలో మంగళవారం రాత్రి జరిగిన రంజాన్ పవిత్ర దిన నమాజులో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం కారెంపూడి జెడ్పీటీసీ షేక్ షఫీ ఇచ్చిన ఇఫ్తార్ విందులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ పీఆర్కే ముస్లిం సోదరులకు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కేను జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, ఎంపీటీసీ, అంజుమన్ కమిటీ చైర్మన్ షేక్ ఆరీఫ్, మాజీ ఎంపీటీసీ షేక్ ఖాసిమ్, ముస్లిమ్ మత పెద్దలు పీఆర్కేను ఘనంగా సన్మానించారు. అంతకు ముందు ఈద్గాకు నిర్మించిన ప్రహరీగోడను ప్రభుత్వ విప్ పీఆర్కే ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావతు ప్రమీలాభాయితేజానాయక్, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి పంగులూరి రామకృష్ణయ్య,మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, పట్టణ పార్టీ అధ్యక్షుడు బొమ్మిన అల్లయ్య పాల్గొన్నారు.

ఇఫ్తారు విందులో ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల: మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తారు విందులు నిలుస్తాయని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 26వ వార్డులో 26వ వార్డు వైఎస్సార్ సీపీ నాయకులు ఆధ్వర్యంలో పట్టణంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తారు విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా పట్టణంలోని బిలాల్ మసీదులో ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు పవిత్ర రంజాన్ నెలల్లో ఉపవాస దీక్షలే కాకుండా దానధర్మాలు చేస్తారని, ప్రతి మతస్తులు తమ సోదరులుగా భావించి వారితో మనస్పర్థలు లేకుండా జీవనం సాగిస్తారని ఆయన తెలియజేశారు.

భానుడి భగభగ

దాచేపల్లి : సూర్య ప్రతాపంతో ప్రజలు విలవిలాడుతున్నారు. మంగళవారం ఉదయం 9గంటల నుంచి భానుడు భగభగమండిపోయాడు. దీంతో ప్రజలు ఇంటి గడప దాటేందుకు భయపడ్డారు. నిత్యం రద్దీగా ఉండే నారాయణపురం ఆర్అండ్‌బీ బంగ్లా సెంటర్ నిర్మానుషంగా మారింది. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.

కన్నెగంటి హనుమంతు సేవలు మరువలేనివి

గురజాల : కన్నెగంటి హనుమంతు సేవలు మరువలేనివని నగర పంచాయతీ వైస్ చైర్ పర్సన్ షేక్ బడేజానీ అన్నారు. పట్టణంలో పుల్లరి ఉద్యమ వీరుడు కన్నెగంటి హనుమంతు 138వ జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమంతు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కన్నెగంటి హనుమంతు సేవా సంఘం సభ్యులు తదితరులున్నారు.

పేదలకు అన్నదానం

గురజాల : సమాజంలో సేవా దృక్పదం కలిగి వుండడం మంచి అలవాటని ప్రతి ఒక్కరూ సేవా దృక్పదం కలిగివుంటే సమాజంలో పేదరికం ఉండదని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కేవీ) అన్నారు. స్థానిక శ్రీ పాటపాటేశ్వరి అమ్మవారి దేవాలయం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేవీ పాల్గొని అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా కాశీవిశ్వనాధం, బండి రవికుమార్, కొండలరావు, కనకం హనుమంతరావు, వి మల్లిఖార్జునరావు, చింతకాయల కళ్యాణ్ తదితరులున్నారు.

25, 26 తేదీల్లో లూథరన్ చర్చి పశ్చిమ సినడ్ మహాసభ



మాచర్ల: పట్టణంలోని లూథరన్ చర్చిలో ఈ నెల 25, 26 తేదీల్లో లూథరన్ పశ్చిమ సినడ్ మహాసభ నిర్వహించనున్నట్లు పశ్చిమ సినడ్ బిషప్ చాట్ల ఐజయ్య తెలిపారు. మంగళవారం పశ్చిమ సినడ్ ప్రతినిధుల కార్యవర్గ సమావేశాన్ని అంబేడ్కర్ సెంటర్ సమీపంలోని చర్చి ప్రాంగణంలో రెండవ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు అంశాల పై చర్చించి విజయవంతంగా సమావేశన్ని నిర్వహించారు. రాబోయే రోజుల్లో పశ్చిమ సినడ్ చర్చిల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. అందులో భాగంగానే ఏప్రిల్ 25, 26 తేదీల్లో మహా సభ నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమానికి పశ్చిమ సినడ్ కార్యవర్గ సభ్యులంతా హాజరై పలు తీర్మానాలు చేశారు. మహాసభకు పశ్చిమ సినడ్ పరిధిలో పాస్టర్లు, డెలిగేట్లు హాజరు కావాలని వారు కోరారు.

ఏళ్ల నాటి కల సాకారం



ఆటోనగర్‌లో బోరు నీరు ప్రారంభిస్తున్న యూనియన్ నాయకులు

- పిడుగురాళ్ల ఆటోనగర్ ప్రారంభానికి సిద్ధం
- ఇచ్చిన మాట నెరవేర్చుకున్న ఎమ్మెల్యే కాసు
- ఆటోనగర్‌లో సౌకర్యాలన్ని పూర్తి
- ఏపీజే అబ్దుల్ కలాం పేరుతో ఏర్పాటు

పిడుగురాళ్ల: ఏళ్ల నాటి కలకు తెర పడింది.. గత ఇరవై ఐదేళ్లుగా మెకానిక్‌లు ఆటోనగర్ ఏర్పాటు కలను నేడు వైఎస్సార్ సీపీ నెరవేర్చింది.. ఎన్నికల ముందు మెకానిక్‌లకు ఇచ్చిన మాటను నేడు గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నిలబెట్టుకున్నారు. 1998 నుంచి పిడుగురాళ్ల మెకానిక్‌లు ఆటోనగర్ కోసం ఎన్నో పోరాటాలు చేశారు. కానీ ఫలితం శూన్యం అయింది... గత టీడీపీ ప్రభుత్వంలో మెకానిక్‌లు ఆటోనగర్ కోసం ప్రయత్నించినా టీడీపీ నాయకులు పట్టించుకోకపోగ మెకానిక్‌ల మధ్య పార్టీల వైర్యం పెట్టి గొడవలు సృష్టించారు. నేడు వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే పిడుగురాళ్ల పట్టణంలోని మెకానిక్‌లకు పార్టీలకు అతీతంగా అర్హుత ఉన్న ప్రతి మెకానిక్‌కు ఆటోనగర్‌లో స్థలాన్ని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పట్టణంలో ఉన్న మెకానిక్‌లను పార్టీలకు అతీతంగా సర్వే నిర్వహించి పని చేసుకుంటున్న మెకానిక్‌లను గుర్తించి అర్హులైన 146 మందిని గుర్తించి వారందరికి ఆటోనగర్‌లో స్థానం కలిపించారు. వైఎస్సార్ ఆటోనగర్ వర్కర్స్ సంక్షేమ సంఘం యూనియన్ అధ్యక్షుడు షేక్ హాజీ కరిముల్లా మేస్త్రీ పట్టణంలోని అన్ని రకాల వాహనల మరమ్మత్తులు చేసే మెకానిక్‌లను కలుపుకోని యూనియన్ బలపరిచి ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేశారు. ఏపీఐఐసీలో ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలైన మెకానిక్‌లకు ఆటోనగర్‌లో ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు సెట్లు స్థలం కేటాయించారు. ఈ ఆటోనగర్ కొండమోడు సమీపంలో ప్రధాన రోడ్డుకు సమీపంలో ఉండడంతో ఇక్కడ స్థలం ధర లక్షల్లో పలుకుతుంది. ఇప్పుడుబైపాస్ రోడ్డు సర్కిల్ కూడా ఆటోనగర్ ప్రవేశ దారి వద్దే నిర్మిస్తూండడంతో ఆటోనగర్ వద్ద ధరలు భారీగా పెరిగాయి. దీంతో విలువైన స్థలాన్ని మెకానిక్‌లకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వ ఏర్పాటు చేసి అందించడంతో మెకానిక్‌లు ఈ సందర్భంగా రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఏపీజే అబ్దుల్ కలాం పేరు నామకరణం..

పట్టణంలోని కొండమోడు సమీంలో మెకానిక్‌ల కోసం ఏర్పాటు చేసిన ఆటోనగర్‌కు దివంగత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం పేరును ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నిర్ణయించారు. అంతే కాకుండా ఫిబ్రవరి 21న అబ్దుల్ కలాం పేరుతో ఆటోనగర్‌కు ప్రవేశ ద్వారం ఆర్చ్ (బోర్డు)ను ఏర్పాటు చేయాలని ఏపీఐఐసీ వైస్ చైర్మన్, మెనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మళ్ల శ్రీజనకు ప్రత్యే లేఖ ద్వారా రికమెండ్ చేశారు.

మౌలిక వసతులు పూర్తి..



పిడుగురాళ్ల పట్టణలో ఏర్పాటు చేసిన ఏపీజే అబ్దుల్ కలాం ఆటోనగర్

ఆటోనగర్‌లో ఇప్పటికే మౌలిక వసతులన్ని పూర్తి చేశారు. ప్రధానంగా సిమెంట్ రోడ్లు, సైడ్ కాల్వలు, విద్యుత్ పోల్స్ ఏర్పాటు, విద్యుత్ సరఫరా, విద్యుత్ ట్రాన్సుఫార్మర్లు ఏర్పాటు, నీటి వసతి కోసం నాలుగు బోర్లు ఏర్పాటు చేశారు. మెకానిక్‌లకు చాలా మందికి పూర్తి స్థాయిలో రిజిస్టేషన్ పనులు పూర్తి అయ్యాయి. కొందరుషెడ్లు నిర్మించుకునేందుకు బ్యాంక్ రుణాల కోసం ప్రయత్నిస్తున్నారు. ఆటోనగర్‌లో అన్ని సౌకర్యాలను ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధలో ఏపీఐఐసీ అధికారులతోపాటు స్థానిక అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి ఆటోనగర్‌ను పూర్తి చేయించారు.

ప్రారంభానికి సిద్ధంగా...

ఆటోనగర్‌లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఇక మిగిలింది ప్రారంభించడమే. పాతికేళ్ల మెకానిక్‌ల కల నేరవేరబోతున్న సందర్భంగా మెకానిక్ యూనియన్ నాయకులు డాక్టర్ అబ్దుల్ కలాం ఆటోనగర్‌ను భారీ స్థాయిలో ప్రారంభించాలని చర్చించుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆటోనగర్ విషయంలో యూనియన్ నాయకులు ఎప్పుడు ఏ సమస్యతో వెళ్లినా వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించారు.

మా కల సాకారం చేశారు



ఎన్నికల ముందు మాకు ఇచ్చిన మాట కోసం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో మా మెకానిక్‌లకోసం ప్రభుత్వ ఉన్నతాధికారులతో మాట్లాడి నేడు మాకు ఆటో నగర్‌ను ఏర్పాటు చేశారు. మాకు ఆటో నగర్ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే సాధించుకున్నాం

– షేక్ హాజీ కరిముల్లా మెస్త్రీ, ఆటోనగర్ యూనియన్ అధ్యక్షుడు, పిడుగురాళ్ల

అనుమతులన్ని వచ్చాయి



మా ఆటోనగర్ కోసం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సహకారంతోనే సాధ్యం అయింది. ఆటోనగర్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అనుమతులన్ని వచ్చాయి. మౌలిక వసతులు పూర్తి అయ్యాయి. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఆటోనగర్ కోరిక త్వరలోనే తీరి, ప్రారంభం కానున్నది.

– సయ్యద్ గౌహార్ అలీ మెస్త్రీ, పిడుగురాళ్ల.

కలాం పేరు మాకేంతో గర్వంగా ఉంది



పిడుగురాళ్ల ఆటోనగర్‌కు ఏపీజే అబ్దుల్ కలాం లాంటి గొప్ప మనిషి పేరు ఏర్పాటు చేయడం మాకేంతో గర్వంగా ఉంది. ఆటోనగర్ కోసం మా యూనియన్ నాయకుల కృషి ఫలం నేడు ఆటోనగర్ సాధించుకున్నాం. వైఎస్సార్ సీపీ పార్టీ ప్రభుత్వ రుణం తీర్చుకోలేం.

– కొమెరగిరి ఉమా చారి మెస్త్రీ, పిడుగురాళ్ల

అద్దె బాధలు తప్పనున్నాయి



ఇప్పటి వరకు మెకానిక్ షాపులు అద్దె భవనాల్లో, ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నాం. అలాగే ప్రధాన రహదారిలో ప్రమాదకరంగా పనులు చేస్తున్నాం. మాకు ఆటోనగర్ ఏర్పాటుతో త్వరలోనే మేము ఆటోనగర్‌లో మాకు కేటాయించిన స్థలాల్లో మెకానిక్ షెడ్లు ఏర్పాటు చేసుకోని అద్దె భవనాల, ప్రమాధాల బారినుంచి ఉపశమనం దొరుక నుంది.

– దాసరి ఆంజనేయులు మెస్త్రీ, పిడుగురాళ్ల

న్యాయం చేయాలని ఆందోళన



మల్లిఖార్జునరావు మృతదేహంతో హైవేపై ధర్నా చేస్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు

దాచేపల్లి : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మాలపాటి మల్లిఖార్జునరావు కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం హైవేపై ఆందోళనకు దిగారు. గత ఆదివారం దాచేపల్లిలో రోడ్డుదాటుతుండగా లారీ ఢీకొని మల్లిఖార్జునరావు మృతిచెందిన విషయం తెలిసిందే. నిరుపేద కుటుంబానికి చెందిన మల్లిఖార్జునరావు కుటుంబానికి లారీ యజమాని న్యాయం చేసేందుకు అంగీకరించకపోవడంతో మృతదేహంతో అద్దంకి–నార్కెట్‌పల్లి హైవేపై ఆందోళనకు దిగారు. నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, నాయకులు కుందురు తిరుపతిరెడ్డి, కొమ్మా కరుణకర్, ఇందిరాకాలనీ నాయకులు లారీ యజమానితో చర్చలు జరిపి నష్టపరిహారం అందించేందుకు అంగీకరించడంతో ఆందోళన విరమించారు.

మల్లిఖార్జునరావు కుటుంబానికి ఎమ్మెల్యే కాసు అండ...

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మల్లిఖార్జునరావు కుటుంబానికి ఎమ్మెల్యే కాసు మహేషరెడ్డి అండగా నిలిచారు. మల్లిఖార్జునరావు మృతదేహాన్నా సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.20 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కాసు అందించారు. వారికి అండగా ఉంటామని అన్నారు. ఎమ్మెల్యే వెంట నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, పట్టణ కన్వీనర్ షేక్ సుభానీ, నాయకులు కుందురు తిరుపతిరెడ్డి, కొప్పుల కృష్ణ, కొమ్మా కరుణకర్ స్థానిక నేతలు తదితరులున్నారు.

అభివృద్ధి పనులపై నేతలతో ఎమ్మెల్యే సమీక్ష



ప్రజాప్రతినిధులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కాసు

దాచేపల్లి : అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. నారాయణపురం ఆర్అండ్‌బీ బంగ్లాలో మండల అభివృద్ధిపై అధికారులు, ప్రజాప్రతినిధులతో మంగళవారం ఎమ్మెల్యే కాసు సమీక్ష జరిపారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా తాగునీటిని ప్రజలు అందించాలని ఎమ్మెల్యే కాసు చెప్పారు. మరమ్మతులకు గురైన మంచినీటి బోర్లకు తక్షణ మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎమ్మెల్యే కాసు సూచించారు. గ్రామాల వారీగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ప్రజాప్రతినిధుల ద్వారా అడిగితెలుసుకున్నారు. పలు గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో కరెంట్ స్తంబాలు వేయాలని ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే కాసును కోరడంతో తక్షణమే ఏర్పాటు చేయాలని విద్యుత్‌శాఖ అధికారులకు చెప్పారు. నారాయణపురం ఆర్అండ్‌బీ బంగ్లా నుంచి నడికుడి వార్డు సచివాలయం వరకు రూ.3.50 కోట్లతో నిర్మించే రోడ్డు పనుల గురించి సంబంధిత అధికారులతో మాట్లాడారు. నగర పంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన పనులపై కూడా చర్చించారు. దాచేపల్లిలోని జగనన్న కాలనీలో నిరుపేదలకు కేటాయించే స్థలాలకు సంబంధించి పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే కాసు ప్రజాప్రతినిధులకు చెప్పారు. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు నిధులు తీసుకవస్తానని, దేశానికే పట్టుకొమ్మలైన గ్రామాల అభివృద్ధి బాధ్యత తమపై ఉందన్నారు. ఈ సమీక్షలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, మాజీ చైర్మన్ మునగా పున్నారావు, జెడ్పీటీసీ మూలగొండ్ల ప్రకాష్‌రెడ్డి, ఎంపీపీ కటకం జయశ్రీ, వైస్ చైర్మన్ కొమెరబత్తిన విజయ్‌కుమార్, వైస్ ఎంపీపీలు కందుల జాను, తండా అబ్దుల్‌సత్తార్, వైఎస్సార్ సీపీ మండల, పట్టణ కన్వీనర్లు కోట కృష్ణ, షేక్ సుభానీ, సొసైటీ అధ్యక్షుడు బత్తుల లింగారెడ్డి పాల్గొన్నారు.

బస్టాండ్ సెంటర్‌లో చలివేంద్రం ఏర్పాటు



కారెంపూడి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో వంగవీటి మోహన్‌రంగా విగ్రహం వద్ద శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం మంగళవారం రాత్రి చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రయాణీకుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని కాపు సంఘ నాయకులు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు పలిశెట్టి కోటేశ్వరరావు, బొమ్మిన అల్లయ్య, కిల్లా కాశీవిశ్వనాథ్, పలిశెట్టి హనుమంతరావు చలివేంద్రాన్ని ప్రారంభించారు.

అన్ని వర్గాల సంక్షేమానికే నవరత్నాలు

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్లరూరల్: రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వీయ సంకల్పంతో ఏర్పాటు చేసిన నవరత్నాల పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని గురజాల నియోజకవర్గ శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కరాలపాడు గ్రామంలోని గ్రామ సచివాలయ పరిధిలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించుకుంటూ గ్రామంలోకి ఆహ్వానం పలికారు. అనంతరం బొడ్డురాయి సెంటర్ నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి గడిచిన నాలుగేళ్లల్లో ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించి వారి పొందిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మత వర్గ బేధం లేకుండా నవరత్నాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలను అందిస్తూ 70 సంవత్సరాల్లో ఏ సీఎం చేయలేని సంక్షేమ పథకాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట ముఖ్యమంత్రి మాత్రమే అందించారన్నారు. ఒక కరాలపాడు గ్రామానికే సుమారు 19 కోట్లకు పైగా నవరత్నాల ద్వారా లబ్ధి చేకూరిందని ఆయన అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు సీఎం జగన్ పెద్ద పీఠ వేస్తున్నారన్నారు. పల్నాడు ప్రాంతంలో మెడికల్ కాలేజీ నిర్మించడం పల్నాడు ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి రాబోతుందన్నారు. గురజాల నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి మంచినీటిని అందించబోతున్నామన్నారు. రైతులకు వెన్నుముకగా ఉంటూ రైతు భరోసా అందిస్తున్నామన్నారు. అందేవిధంగా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి మెలిమైన విత్తనాలు, నాణ్యమైన ఎరువులను అందిస్తున్నామన్నారు. గిట్టుబాటు ధర కల్పిస్తూ భరోసా కల్పించారన్నారు. నాడు నేడుతో పాఠశాలల అభివృద్ధి చేపట్టామని, తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపిస్తే వారి భవిష్యత్ మారుతుందని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పిస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్‌చల్లా పిచ్చిరెడ్డి,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ ముడేల వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ చల్లా శివారెడ్డి, గడ్డం వలి, మాజీ జెడ్పీటీసీ వీరభద్రునిరామిరెడ్డి, ఎంపీపీ అల్లు సత్యవతి పిచ్చిరెడ్డి, వైఎస్ ఎంపీపీలు గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, సాతులూరి బాబు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ చింతా సుబ్బారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు సత్తారేసీతరామిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు నంబూరి పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ గండికోట కోటేశ్వరరావు, పల్నాడు యువజన విభాగ పల్నాడు ప్రధాన కార్యదర్శి ఇల్లూరి వెంకటరామిరెడ్డి, ఎంపీటీసీ అన్నబోతుల గురవారెడ్డి, ముడేల శ్రీనివాస్‌రెడ్డి, ముడేల సుబ్బారెడ్డి, మద్దసాని రమణారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ భూమిరెడ్డి యల్లారెడ్డి, గ్రామ కన్వీనర్ అబ్దుల్లా, మాబు, వలి, బుర్రి వెంకశరెడ్డి, ఇల్లూరి పుల్లారెడ్డి, ముడేల వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, తంగిరాల వెంకటరామిరెడ్డి, మాదాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ గ్రామాన జగనన్నే మా నమ్మకం



కొత్తపల్లిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో

మాచర్ల రూరల్: అన్ని వర్గాలకు ఆర్థిక భరోసా కలిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పరిపాలనలో మన భవిష్యత్తు జగనన్నేనని చాటిచెప్పాలని ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు, కన్వినర్ శేరెడ్డి వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కొత్తపల్లి, కొప్పునూరు, విజయపురిసౌత్ గ్రామాలలో జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆర్థిక భరోసా కల్పించే సుపరిపాలనను ప్రతి కుటుంబీకులు ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి లబ్ధిదారుని వద్ద నుంచి సంతకం తీసుకుని వారి ఫోన్ నెంబర్ ద్వారా మిస్డ్ కాల్ చేయించి గృహ యజమాని అనుమతితో స్టిక్కర్లు అంటిస్తూ గ్రామ, గ్రామాన జగనన్న మీ కోసం కార్యక్రమాన్ని పూర్తి చేస్తున్నారు.

దుర్గి: గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వైఎస్సార్ సీపీ శ్రేణులు విస్తృతంగా పర్యటిస్తూ మా నమ్మకం నువ్వే జగనన్న అంటూ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఎంపీపీ ఏచూరి సునీత సాయి శంకర్, సర్పంచ్ తోటకూర నాగేశ్వరరావు, ఎంపీటీసీ పసుపులేటి వెంకటరామయ్య, ఉప సర్పంచ్ గొంది నాసరయ్య, సచివాలయ కన్వీనర్ కట్టబోయిన రవి, పుట్ట మారుతి, కొల్లి హనుమయ్య పాల్గొన్నారు.

దాచేపల్లి : మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. నగర పంచాయతీ పరిధిలోని 17వ వార్డులో ఈ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. వార్డు పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదే విధంగా మండల వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు వేల్పుల ధర్మదేవ్, నాయకులు పల్లపు హనుమంతరావు, ఐనాల శ్రీరాములు, యనాల నాగేశ్వరరావు, వంకాయలపాటి పిచ్చయ్య, కొర్రపాటి ఏర్రయ్య, బొల్లంపల్లి మరియదాసు, పేరుపాగు యోబు, మేడి మరియదాసు, బొల్లంపల్లి ఏసుదానం, జిలుగు లాజర్, శ్రీపతి ఆనందరావు, ఆలేటి పిచ్చయ్య పాల్గొన్నారు.

మాచర్ల: పట్టణంలోని 26వ వార్డులో వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ షేక్ దస్తగిరి కన్వీనర్, గృహసారథులు ఇంటింటికీ తిరిగి జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రతి ఇంటికి తిరిగి స్టిక్కర్లును అంటించి బుక్‌లెట్‌లు అందజేశారు. రాష్ట్రాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తూ పేదల పెన్నిధిగా ఉన్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సాయాన్ని గుర్తించి మరోసారి జే జేలు పలకాలని కోరారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే చేరుస్తూన్నారన్నారు. ప్రతి ఒక్కరికీ అభివృద్ధి పథకాల గురించి వివరిస్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధికి, సీఎం జగన్ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను తేడాను ప్రజలకు వివరించారు. ప్రస్తుతం సీఎం జగన్ నిరంతరం రాష్ట్రాభివృద్ధికి పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్‌ను తిరిగి గెలిపించు కోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలందించారని, ఈ కార్యక్రమంలో 26వ వార్డు పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు గృహసారథులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని సంక్షేమ అభివృద్ధి అందిస్తున్న ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. పట్టణంలోని 33 వార్డులో ఆయా కౌన్సిలర్ల ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్, మా భవిష్యత్ నువ్వే జగన్ అనే కార్యక్రమన్ని నిర్వహించారు.



జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ షేక్ దస్తగిరి, పార్టీ నేతలు



9వ వార్డులో మా నమ్మకం నువ్వే జగన్ స్టికర్‌ను అంటిస్తున్న 9, 26, 33, వ వార్డు కౌన్సిలర్లు

కార్యక్రమంలో భాగంగా 9వ వార్డులో వార్డు కౌన్సిలర్ మాదాల కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి తిరిగి సంక్షమ పథకాల వివరాలు తెలుసుకున్నారు. 26వ వార్డులో కౌన్సిలర్ అన్నెం పద్మావతి ఆధ్వర్యంలో ప్రతి గడప తట్టి వారికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందించే సంక్షేమ పథకాలను తెలుసుకుని, ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగన్ స్టికర్‌ను అంటించారు. కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, గృహసారథులు, వలంటీర్లు తదితరులు ఉన్నారు.

కారెంపూడి: మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట చరిత్రలో ఎన్నడూ ఎవరూ అమలు చేయలేని గొప్ప సంక్షేమ పథకాలను పేదలకు అందించడంతో పాటు పాలనను గ్రామ ప్రజల ముంగిట్లోకి తీసుకొచ్చి ప్రజలకు సాధికారతను తీసుకొచ్చారని అలాంటి సీఎంకు ప్రజలు అండగా ఉండాలని మండల పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని పేటసన్నెగండ్ల పరిధిలోని బాలచంద్రానగర్‌లో మంగళవారం రాత్రి మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సచివాలయ కన్వీనర్, వలంటీర్, గృహసారథులతో పాటు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి సర్పంచులు నియామకం

మాచవరం: మండలంలోని రేగులగడ్డ, వేమవరం గ్రామాలకు ఇన్‌చార్జి సర్పంచులను నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్‌రెడ్డి నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటి వరకు రేగులగడ్డ సర్పంచ్‌గా కొనసాగిన అలవాల లక్ష్మి, వెంకటేశ్వర్లు అనారోగ్య కారణాలతో సెలవు పెట్టడంతో ఉప సర్పంచ్‌గా ఉన్న జక్కుల వెంకాయమ్మ కొండలు ఇన్‌చార్జి సర్పంచ్‌గా నియమితులయ్యారు. వేమవరం గ్రామ సర్పంచ్‌గా ఉన్న దొండేటి కృష్ణారెడ్డి అనారోగ్య కారణాలతో సెలవు పెట్టడంతో ఉప సర్పంచ్ గాదె కనకారెడ్డి ఇన్‌చార్జి సర్పంచ్‌గా నియమిస్తూ జిల్లా అధికారుల నుంచి ఉత్తర్వులు అందినట్లు పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తెలిపారు. వీరి నియామకం పట్ల వైఎస్సార్ సీపీ మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు అభినందనలు తెలిపారు.

కన్నెగంటిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



కన్నెగంటి హనుమంత్ చిత్రపటానికి పూలమాలలు వేసి మాట్లాడుతున్న శ్రీనివాస్

రెంటచింతల: పుల్లరి ఉద్యమకారుడు కన్నెగంటి హనుమంత్‌ను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అఖిల భారత కన్నెగంటి సేవాసంఘం అధ్యక్షుడు నారాయణపురం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కన్నెగంటి హనుమంత్ జయంతిని పురష్కరించుకుని రెంటచింతలలో కన్నెగంటి హనుమంత్ చిత్రపటానికి ఆయన రెంటచింతల సర్పంచ్ పూజల పుష్పావతి రామయ్యతో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంత పుల్లరి, స్వాతంత్ర్య ఉద్యమంలో హనుమంత్ చిన్న వయస్సులోనే చురుకుగా పాల్గొని ప్రాణాలను సైతం త్యాగం ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని కొనియాడారు. అనంతరం గురజాల నగర పాలక పంచాయతీ వైస్ చైర్మన్ షేక్ బడేజాన్, పల్నాడు జిల్లా సీపీఐ సమాయ కార్యదర్శి షేక్ ఉసేన్‌లను దుశ్శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కన్నెగంటి హనుమంతు గౌరవ అధ్యక్షుడు గాదె లూర్దుమర్రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు పూజల వెంకటేష్, ఎం.రత్నాకర్, జి.సర్వేస్వరరావు, డి.శ్రీనివాసరావు, జి.గోపి తదితరులున్నారు.

• విద్యుత్ షాక్‌కు గురై లారీ దగ్ధం

గురజాల : విద్యుత్‌షాక్‌కు గురై లారీ దగ్ధమైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. మాడుగుల శివారు అంజనాపురం గ్రామంలో లారీపై గురజాల నుంచి మాడుగులకు లారీపై పెద్ద పొక్లయిన్‌ను తీసుకువెళ్తున్న నేపథ్యంలో విద్యుత్ తీగలకు తగిలి లారీ దగ్ధమైందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రమాదం జరగలేదు.